వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 11 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-



వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 11 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | జూన్ 2024 | వెల : రూ 10/-



# రైతు రుణమాఫీకి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్

- తెలంగాణ రైతాంగానికి శుభవార్త
- ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ
- కేబినేట్ భేటీలో కీలక నిర్ణయం
- ఐదేళ్ల కాలంలో తీసుకున్న రుణాలకు వర్తింపు
- 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయం
- 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు పరిగణన
- మీడియాకు వివరాలు వెల్లడించిన సిఎం రేంవత్ రెడ్డి

ప్రజా స్వేచ్ఛ- హైదరాబాద్,

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఏకమొత్తంలో రణమాఫీ చేయడంతో పాటు, విధివిధానాలను రూపొందించనుంది. ఈ క్రమంలో రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం ఇచ్చింది. రుణమాఫీకి కటాఫ్ నిర్ణయించింది. డిసెంబర్ 9వ తేదీని రుణమాఫీ కటాఫ్ తేదీగా ఏకగ్రీవ తీర్మానం చేసింది రాష్ట్ర కేబినెట్. అంతేకాదు.. రుణాలన్నింటినీ ఏకకాలంలో మాఫీ చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 9, 2023 ముందు నాటికి తీసుకున్న రుణాలన్నింటినీ ఒకే విడతలో మాఫీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 47 లక్షలకు పైగా మంది రైతులకు ఊరట లభించనుంది. న్నికల

-మిగతా 2 లో





# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేత పోచారం

- కాంగ్రెస్ ఆకర్ష్‌కు పోచారం అట్రాక్షన్
- కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేత పోచారం
- పోచారం ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించిన సిఎం రేవంత్
- తండ్రీకొడుకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం
- తెలంగాణ అభివృద్ధి కోసమే పార్టీ మారుతున్నట్లు ప్రకటన
- రైతు సంఓపమం కోసమే అని ప్రకటించిన శ్రీనివాసరెడ్డి

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్,

భారాసకు భారీ షాక్ తగిలింది. తెలంగాణ మాజీ స్పీకర్, భారాస బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పోచారంతో పాటు ఆయన కుమారుడూ కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల సందడి సద్దు మణగడంతో కాంగ్రెస్ ఆకర్ష్‌కు పదను పెట్టింది. చాపకింది నీరులా వ్యవహారం చక్కబడింది. అనూహ్యంగా పోచారం శ్రీనివాసరెడ్డి స్వయంగా సిఎం రేవంత్‌ను తన ఇంటికి ఆహ్వానించారు. దీంతో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి బలరామ్ నాయక్ తదితరులు

-మిగతా 2 లో



## ఢిల్లీ లిక్కర్ కేసులో దక్కని ఊరట

-కవిత బెయిల్ జూలై 9 వరకు పొడిగింపు

-కేజ్రీవాల్ బెయిల్‌పై హైకోర్టు స్టే..తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు ఊరట దక్కడం లేదు. ఆమె బెయిల్‌ను కోర్టు తిరస్కరించడమే గాకుండా జులై9 వరకు కస్టడీని పొడిగించింది. ఇక ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు బెయిల్ మంజూరు

-మిగతా 2 లో

# ఎమ్మెల్యేల జంపింగ్‌తో బిఆర్ఎస్‌లో అలజడి



- భారీగా చేరికలకు స్కెచ్ వేసిన కాంగ్రెస్
- విపక్ష స్థానంలోకి రావాలని బిజెపి ఆరాటం
- పోచారంతో మొదలైన చేరికల పర్వం
- బిఆర్ఎస్ ప్రతిపక్ష హోదాకు ముప్పు

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్,

భారత రాష్ట్ర సమితిలో అంతర్గతంగా అలజడి రేగుతోంది. ఊహించని విధంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో బీఆర్ఎస్ పడిపోయింది. ఆయన ఇంటి మందు ధర్నా చేసేందుకు బాల్క సుమన్ నేతృత్వంలో కొంత మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు. కానీ ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే.. ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ... కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని కలిశారు. దీంతో.. పార్టీ నుంచి వలసలు చాలా పెద్ద స్థాయిలో ఉంటాయన్న అభిప్రాయం కలుగుతోంది. చేరికలను ప్రోత్సహించడం ద్వారా ఎమ్మెల్యేలను కాంగ్రెస్, బిజెపిలు పంచుకోవాలని చూస్తున్నాయని తెలుస్తోంది. బిఆర్ఎస్‌కు ప్రతిపక్ష పాత్ర లేకుండా చేస్తే..ఆ స్థానాన్ని బిజెపి ఆక్రమించుకోవాలని చూస్తోంది. దీంతో బిఆర్ఎస్ నుంచి చేరికలను ప్రోత్సహిస్తున్నారు.

-మిగతా 2 లో



# రెండురోజుల పర్యటనకు బంగ్లా ప్రధాని రాక

## -షేక్ హసీనాకు ఎయిర్‌పోర్టులో స్వాగతం

న్యూఢిల్లీ,

బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం భారత్ చేరుకున్నారు. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బంగ్లా ప్రధాని

-మిగతా 2 లో

# సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

- ఎన్‌డిఎ విజయంతో మరోమారు అధికారం
- కాశ్మీర్‌లో ఎన్నికల తరవాత రాష్ట్రహోదా
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోడీ



ప్రజా స్వేచ్ఛ-శ్రీనగర్,

'సుస్థిరత'కే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు పెద్దపీట వేశారని, సుస్థిరతను కోరుకుంటున్నామనే సందేశాన్ని ఎన్నికలు ఫలితాలు చాటిచెప్పాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడాన్ని ప్రస్తావిస్తూ, సుస్థిర ప్రభుత్వమనే

-మిగతా 2 లో

# సింగరేణికి నష్టం రాకుండా చూస్తా




- తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత
- కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి
- సింగరేణికి కొత్త గనులు కేటాయించాలన్న భట్టి
- త్వరలోనే అఖిలపక్షంతో ప్రధానిని కలుస్తానని వెల్లడి

ప్రజా స్వేచ్ఛ-హైదరాబాద్,

సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లకుండా చూస్తానని, తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత అని కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో బొగ్గుగనుల వేలాన్ని ప్రారంభించిన

-మిగతా 2 లో

# రైతు రుణమాఫీకి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్

(మొదటి తరువాయి)

హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో రుణామాఫీలు చేస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉండటం కారణంగా ఆలస్యమైంది. ఇప్పుడు ఎన్నికల కోడ్ లేకపోవడంతో రుణాల మాఫీపై స్పీడ్ పెంచింది సర్కార్. ప్రధానంగా ఆగస్ట్ 15 లోపు రైతు రుణాలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటన మేరకు.. ప్రభుత్వం స్పీడ్ పెంచింది. రైతు రుణాల మాఫీ ప్రధానంశంగా రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం నాడు భేటీ అయ్యింది. ఈ భేటీలో రైతు రుణమాఫీ ఎలా చెయ్యాలి. దశల వారీగా చేయాలా? ఒకేసారి చేయాలా? అర్హులు ఎవరు? ఎవరి రుణాలు మాఫీ చేయాలి? అంశాలపై కూలంకశంగా చర్చించారు. అనంతరం.. రైతు రుణమాఫీని ఏకకాలంలో చేయాలని తీర్మానం చేశారు. అది కూడా ఆగస్ట్ 15 లోపు ఈ పక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. రుణమాఫీపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 9 2023లోపు తీసుకున్న రుణాలన్నీ మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా, మద్దతు ధరపై ఈ కేబినెట్ సమావేశంలో ప్రధానంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంది. ఇందుకు అవసరమైన నిధుల సమీకరణతో పాటు విధివిధానాలను కూడా చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నారు. అయితే.. ఈ పథకాలకు ఎవరెవరు అర్హులు అన్న దానిపై నిర్ణయం కూడా తీసుకోనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ ట్యాక్స్ చెల్లింపు దారులు రైతు రుణమాఫీ వర్తించే అవకాశం లేదు. ఇప్పటికే అధికారులు మహారాష్ట్ర, రాజస్థాన్ వెళ్లి అక్కడ అధ్యయనం చేసి నివేదిక సమర్పించారు అధికారులు. ఈ కేబినెట్ మొత్తం రైతులకు సంబంధించిన ప్రయోజనాలపైనే ఎక్కువగా చర్చించారు. కేబినేట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి వివరాలను మీడియాకు వెల్లడించారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ విధానమని, రైతులకు ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ.. ఏదైనా మాట చెబితే అది శిలా శాసనం. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొని నిలబడి.. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం మా నాయకుల గొప్పతనం.. కమిట్ మెంట్. 2022 మే 6 వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ రుణమాఫీ హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత ప్రభుత్వం 2014, 2018లో రుణమాఫీ చేసింది. మొదటిసారి రూ.16వేల కోట్లు, రెండో సారి రూ.12వేల కోట్లు రుణమాఫీ చేసింది. అప్పటి ప్రభుత్వం 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయించింది. మా ప్రభుత్వం 2018 డిసెంబరు 12 నుంచి మొదలు పెట్టి.. 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్ తేదీగా పరిగణనలోకి తీసుకుంది. ఐదేళ్ల మధ్య కాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న రైతులు తీసుకున్న రుణాలు రూ.2లక్షల వరకు మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. రుణమాఫీతో 47 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుందని తెలిపారు. రుణమాఫీ విధివిధానలను జివోలో తెలియచేస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసా అమలుపై మంత్రివర్గ ఉపసంఘం వేశామని అన్నారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తుందని అన్నారు.

# ఢిల్లీ లిక్కర్ కేసులో దక్కని ఊరట

(మొదటి తరువాయి)

చేసినా, ఇడి వాల్ చేయడంతో వ్యవహారం హైకోర్టుకు చేరింది. కిందికోర్టు ఇచ్చిన బెయిల్‌పై హైకోర్టు స్టే విధించింది. దీంతో ఇద్దరికీ బెయిల్ కష్టాలు ప్పడం లేదు. ఈ క్రమంలో సీబీఐ ప్రత్యేక కోర్టులో బీఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు ఎదురుదెబ్బ తగిలింది. లిక్కర్ పాలసీ పై సీబీఐ దాఖలు చేసిన కేసులో కవితకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. కవిత జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో ఆమెను వర్చువల్‌గా కోర్టు ముందు అధికారులు హాజరుపరిచారు. జులై 7వరకు కస్టడీ పొడిగిస్తూ సిబిఐ ప్రత్యేక కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మార్చి 15వ తేదీన హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆమె జ్యుడిషియల్ కస్టడీలోభాగంగా న్యూఢిల్లీలోని తీహార్ జైల్లో ఉన్నారు. బెయిల్ కోసం న్యాయస్థానాల్లో పోరాటం చేస్తున్నారు. ఆ తర్వాత ఇదే కేసులో ఆమెను సీబీఐ సైతం విచారించి అరెస్టు చూపించింది. మరోవైపు ఇదే కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు సాధారణ బెయిల్ మంజూరు చేసింది కానీ.. ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చింది. కవిత బెయిల్ కోసం ఆమె తరపు న్యాయవాదులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కనీసం మధ్యంతర బెయిల్ కూడా దక్కలేదు. బీఆర్ఎస్ పార్టీ న్యాయ విభాగం కూడా శ్రమిస్తోంది. ఇటీవల కవిత కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసినప్పటికీ.. ఆమెకు బెయిల్ లభించలేదు. తనను అక్రమంగా అరెస్టు చేశారని.. ఇది మనీలాండరింగ్ కేసు కాదని, పొలిటికల్ లాండరింగ్ కేసని అప్పట్లో కవిత చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. ఇప్పుడు ఆమె కస్టడీని కూడా కోర్టు పొడిగిస్తూ వస్తోంది. ఈ కేసులో కవితే ప్రధాన నిందితురాలని, ఆమెకు బెయిల్ వస్తే సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఈడీ వాదిస్తూ వస్తోంది. కాగా.. ఈమేరకు ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. కాగా.. ఈ కేసులో 100 కోట్ల ముడుపులు చేతులు మారాయని.. అందులో కీలక సూత్రధారి, పాత్రధారి కవితేనంటూ ఈడీ, సీబీఐ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేత పోచారం

(మొదటి తరువాయి)

నేగా పోచారం ఇంటికి వెళ్లారు. కాసేపట్లోనే ఈ ప్రకటన వచ్చింది. అనంతరం రేవంత్, పోచారం మీడియాతో మాట్లాడారు. రైతుల సంక్షేమానికి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నో సేవలందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. ఈ విషయంలో పోచారం సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. వ్యవసాయం దండగ కాదని.. పండగ చేసే బాధ్యత తమదని చెప్పారు. రైతు సంక్షేమ రాజ్యం కోసం సహకరించే అందరి మద్దతు తీసుకుని ముందుకెళ్తామన్నారు. పోచారం లాంటి వారి సలహాలు తీసుకుని ముందుకు వెళతామని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించామన్నారు. అండగా పెద్దలు నిలబడాలని కోరినట్టు వెల్లడించారు. తెలంగాణ రైతుల సంక్షేమం కోసం పోచారం కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. 'రైతుల సంక్షేమంపై వారి సలహాలు సూచనలు తీసుకుని ముందుకెళతాం. రైతు రుణమాఫీ విధివిధానాలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నాం. భవిష్యత్‌లో పోచారం శ్రీనివాస్ రెడ్డికి సముచిత గౌరవం ఇస్తాం. నిజామాబాద్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆయన సహకారం తీసుకుంటాం. ఇది రైతు రాజ్యం.. రైతు సంక్షేమ రాజ్యం.. రైతు సంక్షేమం కోసం అవసరమైన అందరినీ కలుపుకుని పోతాం.' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉదయం పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తి అయిన వేళ ఇవాళ మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. సుమారు రెండు గంటల చర్చల అనంతరం పార్టీలో చేరుతున్నట్టు మాజీ స్పీకర్ పోచారం మీడియాకు తెలిపారు. రైతు బిడ్డను కాబట్టి.. వ్యవసాయంతో ఉన్నటువంటి అనుబంధం తెలుసు కాబట్టి వారు తీసుకుంటున్న నిర్ణయాలకు అండగా ఉండాలని, రైతులు బాగుపడాలని, వారి కష్టాలు తీరాలని ఉద్దేశంతో రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. కొన్ని సమస్యలు వస్తాయి.. వాటిని అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నారు. వారి కేబినెట్‌ను అభినందిస్తున్నాను. నా జీవితంలో రాజకీయంగా ఆశించేది ఏం లేదు. రైతులతో పాటు వ్యవసాయం బాగుండాలి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రగతిలో చేదోడు వాదోడుగా ఉండాలని నిర్ణయించుకున్నాను అని పోచారం తెలిపారు. టీఆర్ఎస్ కంటే ముందు టీడీపీలో ఉన్నాను. ఆనాడు ఉన్న పరిస్థితులను బట్టి టీఆర్ఎస్‌లో చేరాను. కాంగ్రెస్ పార్టీతోనే నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. మళ్లీ చివరగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. రేవంత్ కార్యక్రమాలు నచ్చి వారి నాయకత్వాన్ని బలపరచాలని కాంగ్రెస పార్టీలో చేరాను. రైతుల సంక్షేమాన్ని మాత్రమే నేను కోరుకుంటున్నాను. రేవంత్‌ను భగవంతుడు ఆశీర్వదించాలని ప్రార్థిస్తున్నానని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న పరిణామాలను గమనిస్తు న్నానని.. సీఎం రేవంత్‌ను మనస్ఫూర్తిగా ఇంటికి ఆహ్వానించానని పోచారం తెలిపారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టుల ప్రగతికి తీసుకున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయన్నారు. తాను రైతుబిడ్డనని.. అందుకే ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు అండగా ఉండాలనే రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్లు వివరించారు. సమస్యలను అధిగమిస్తూ సీఎం రేవంత్ ధైర్యంగా ముందుకెళ్తున్నారు.

# ఎమ్మెల్యేల జంపింగ్‌తో బిఆర్ఎస్‌లో అలజడి

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో కొందరు బిజెపిలోకి వెళ్లాలని అనుకుంటున్నట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాల లోగా బిఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. పార్టీ ముఖ్య నేతలంతా ఇతర పార్టీల్లోకి క్యూ కడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక సీట్లలో డిపాజిట్లు కూడా కోల్పోవడంతో చాలా మంది నేతలు రాజకీయ భవిష్యత్ పై ఆందోళన చెందుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి వారిపై ఒత్తిడి వస్తోంది.ప్రస్తుతం 35 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో ఉన్నారు. వీరిలో కనీసం ఇరవై మందిని పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. మిగతా వారిపై బీజేపీ వల విసురుతోంది. పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిపై ఈడీ దాడులు రాజకీయమేనని అనుకుంటున్నారు. ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకు బీఆర్ఎస్ హైకమాండ్ ప్రయత్నాలు చేస్తోంది. కొద్ది రోజుల కిందట నలుగురు ఎమ్మెల్యేలను కేసీఆర్ ఫామ్ హౌస్‌కు పిలిపించుకుని మాట్లాడారు. కానీ వారెవరూ పార్టీలో ఉండే అవకాశాలు కనిపించడం లేదు.పార్టీ మారుతారని భావిస్తున్న మరికొంత మంది ఎమ్మెల్యేలతోనూ కేసీఆర్ మాట్లాడుతున్నారు. అయితే చాలా మంది స్పందించడం లేదు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సహా చాలా మంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని అంటున్నారు. పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అసెంబ్లీ సమావేశం కాబోతోంది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవ్వాలని అనుకుంటున్నారు.

# సుస్థిరతకే దేశ ప్రజల ఓటు

(మొదటి తరువాయి)

కొత్త శకంలోకి దేశం అడుగుపెట్టిందన్నారు. జమ్మూకశ్మీర్‌కు త్వరలోనే తిరిగి రాష్ట్ర హోదా కలిగించున్నామనే సంకేతాలిస్తూ, అసెంబ్లీ ఎన్నికల ద్వారా కశ్మీర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడే సమయం ఎంతో దూరంలో లేదని ప్రధాన మంత్రి అన్నారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో రెండ్రోజుల పర్యటనలో ఉన్న ప్రధాని శుక్రవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రజల అంచనాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ఫలితాలు చూపెట్టిందని, పనితీరు ఆధారంగానే ప్రజలు 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. తమకంటే ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను ప్రస్తావిస్తూ, గత శతాబ్దంలోని చివరి దశాబ్దంలో అస్థిర ప్రభుత్వాలను చూశామనీ, పదేళ్లలో ఐదుసార్లు ఎన్నికలు జరిగాయని అన్నారు. ఎన్నికలకే దేశం పరిమితమైందే కానీ ఎలాంటి ప్రగతి సాధించలేకపోయిందన్నారు. ఇలాంటి అస్థిరత, అనిశ్చితి సమయంలో ఇండియాను ముందుకు తీసుకువెళ్తేందుకు తాము పగ్గాలు చేపట్టామని, పలు ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని చెప్పారు. ఇదంతా గతమని, ఇప్పుడు ఇండియా సుస్థిర ప్రభుత్వ శకంలోకి అడుగుపెట్టిందని, ప్రజాస్వామ్యం మరింత పటిష్టమైందని అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతలో జమ్మూకశ్మీర్ పాత్ర కీలకమని చెప్పారు. మానవత్వం, ప్రజాస్వామ్యం, కశ్మీరియత్ కోసం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కన్నకలలు సాకారం కానున్నాయని అన్నారు. ఈ ఎన్నికలతో జమ్మూకశ్మీర్ ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం, తద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలు సైతం జరుగుతున్నాయని చెప్పారు.

# సింగరేణికి నష్టం రాకుండా చూస్తా

(మొదటి తరువాయి)

అనంతరం ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పిన అంశాలను పరిశీలిస్తామని, సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం రాకుండా చూస్తానని అన్నారు. ఆదాయం కోసమే బొగ్గుగనుల వేలం వేయడం లేదని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టామని కిషన్ రెడ్డి చెప్పారు. ఒడిశాలోని నైని బ్లాక్‌లో సింగరేణికి లాభం వచ్చే విధంగా ప్రొడక్షన్ స్టార్ట్ చేస్తామని అన్నారు. దీనిపై త్వరలోనే ఒడిస్సా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడతామని కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కాలరీస్ లో కేంద్ర ప్రభుత్వానికి 49శాతం వాటా ఉందని చెప్పారు. సింగరేణిని కాపాడుకునే బాధ్యత కేంద్రంపైనా ఉందని చెప్పారు. గత ప్రభుత్వ విధానాల వల్ల సింగరేణి నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు. కమర్షియల్ మైన్ యాక్షన్ పారదర్శకంగా జరుగుతుందని, బిడ్డర్స్ కు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. పదేండ్ల క్రితం పరిశ్రమలకు పవర్ హాలీడే ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదని, కొత్త పాలసీ వల్ల నిరంతరం విద్యుత్ సరఫరా అవుతోందని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అవకాశం ఇస్తే అఖిల పక్షంగా వచ్చి ప్రధానిని కలుస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 10వ బొగ్గు వేలం పక్రియను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. సింగరేణికి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ ప్రకారం సింగరేణి కి బొగ్గు బ్లాకులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మల్లు భట్టి విక్రమార్క వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ నుంచి కాకుండా మొట్టమొదటి సారి కమర్షియల్ బొగ్గు గనుల వేలం పక్రియ హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారని తెలిపారు. కిషన్ రెడ్డికి తెలంగాణ పరిస్థితులు బాగా తెలుసన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణకి ఆయువు పట్టు, కొంగుబంగారం అన్నారు. సింగరేణి బొగ్గు వల్లే మన రాష్ట్రంలో థర్మల్ ప్లాంట్స్ నడుస్తున్నాయన్నారు.

# రెండురోజుల పర్యటనకు బంగ్లా ప్రధాని రాక

(మొదటి తరువాయి)

హసీనాకు కేంద్ర సహాయ మంత్రి కృతివర్ధన్ సింగ్ స్వాగతం పలికారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత్ పర్యటనతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత బలపడతాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. భారత్ పొరుగునున్న దేశాల్లో నమ్మకమైన కీలక భాగస్వామి దేశం బంగ్లాదేశ్ అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం కొత్తగా ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. దేశానికి వస్తున్న ద్వైపాక్షిక దేశం బంగ్లాదేశ్ అని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పర్యటనలో ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా భారత రాష్ట్రపతి దౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తోపాటు ప్రధాని నరేంద్ర మోదీతో బంగ్లా ప్రధాని హసీనా సమాశమవనున్నారు. మరోవైపు జూన్ 9వ తేదీ ప్రధాని మోదీతోపాటు ఆయన కేబినెట్ ప్రమాణ స్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. వారిలో బంగ్లా ప్రధాని షేక్ హసీనా కూడా ఉన్నారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో బంగ్లా ప్రధాని షేక్ హసీనా భేటీ అయిన విషయం విధితమే.

# పభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





- కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్
-'విద్యార్థులకు నోట్ బుక్స్ దుస్తులు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసిన కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్"

ప్రజా స్వేచ్ఛ-ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డులో బోయవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ దుస్తులను పంపిణీ చేసి విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం తీసుకొని ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి బడిబాట కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అలాగే ప్రభుత్వం ఒక లక్ష్యంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లు దుస్తులను అందిస్తూ అనుభవం కలిగిన ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ మీడియంలో పాఠాలు చెప్పడానికి ప్రత్యేక శిక్షణలు ఇప్పించి బోధన విధానం సులువుగా ఉండే విధంగా విద్యార్థులకు విద్యాభ్యాసం అందిస్తుంది మరి ముఖ్యంగా కొన్ని పాఠశాలకు నూతన భవనాలను నిర్మాణం చేపిస్తూ పురాతనమైన పాఠశాల భవనాలను కూడా నూతనంగా సుందరీకరణ పనులు కూడా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అలాగే జాతీయ నులీ పురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలను కూడా విద్యార్థి విద్యార్థులకు వెయ్యడం జరిగింది. పాఠశాల ఆవరణలో మురికి నీళ్ల నిలువ ఉండకుండా చూసుకోవాలని పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం తీసుకొని క్రిమి కీటకాలు సంచరించకుండా ఎప్పటికప్పుడు పాఠశాల ఆవరణ శుభ్రం చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట రెడ్డి, శ్రీదేవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రవివర్ధన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపే బాబు, గుడ్డెంకి ప్రమోద్, రాజు, ప్రభాకర్, మహేందర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని ప్రదేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

-కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీఓ జులూరు పద్మావతి



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధి హామీ పని ప్రదేశంలో మండల పరిషత్ అధికారిని జులూరు పద్మావతి ఉపాధి కూలీలతో యోగా చేయించే ముందు మాట్లాడుతూ యోగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని ప్రతి ఒక్కరూ జీవనశైలిలో భాగంగా యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఎంపీఓ సూర్య నమస్కారం తో మొదలుపెట్టారు ప్రాణాయామం, శీర్షాసనం, తదితర యోగాసనాలు చేసి చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి రమేష్, ఏఎన్ఎం పి మమత, విబీకే ఎన్ సరిత, ఉపాధి హామీ ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ బి వైష్ణవి, ఆశకార్యకర్త ఆర్ రజిత, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# కూరెళ్ళ పాఠశాలలో5000/-ల విలువ కలిగిన నోట్ బుక్స్ పంపిణీ

-విరాళం ప్రకటించిన ఎల్ఐసీ ఏజెంట్ మారుపాక వెంకటేశం



ప్రజా స్వేచ్ఛ-ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు పాఠశాల మొత్తం విద్యార్థులకు మారుపాక వెంకటేశం ఎల్ఐసీ ఏజెంట్ 5000 రూపాయలు విరాళంతో విద్యార్థులందరికీ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. వారి దయార్థహృదయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజులలో మీరు ఇంకా ఎన్నో ఇటువంటి సహాయ సహకారాలు అందించాలని ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్ గడ్డం అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు సత్తయ్య, బిక్షం ,మల్లేష్, తదితరులు పాల్గొని మారుపాక వెంకటేశంకి నోట్ బుక్స్ అందజేసినందుకు ఘనంగా సన్మానం చేశారు.

# శ్రీ విద్యానికేతన్ స్కూల్ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ :
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజు బిజెపి మోత్కూర్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య ఆధ్వర్యంలో శ్రీ విద్యానికేతన్ స్కూల్ ఆవరణంలో యోగ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి గౌరుశ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, కాంబోజు మహేందర్,గుంటి సతీష్,గుదే మధుసూదన్ యాదవ్, సజ్జనం మనోహర్, చేకూరి మల్లేష్, టంగుటూరి వెంకన్న, జినుకల దశరథ, అన్నెపుసత్యనారాయణ, కడమంచి సైదులు, వనం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాగేశ్వరరావు మృతికి నామ సంతాపం

-ఫోన్ లో కుటుంబ సభ్యులకు పరామర్శ



ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
బోనకల్ మండలం ఆళ్లపాడు గోవిందాపురం గ్రామానికి చెందిన భాగం రమేష్ తండ్రి భాగం బాగేశ్వరరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఫోన్ లో వారి కుటుంబ సభ్యులు రమేష్, తదితరులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాప, సానుభూతిని వ్యక్తం చేశారు.ధైర్యంగా ఉండాలని వారికి భరోసా కల్పించారు. బాగేశ్వరరావు తో ఉన్న అనుబంధాన్ని , చొరవను ఈ సందర్భంగా నామ గుర్తు చేసుకొని, బాధపడ్డారు. టీడీపీ లో ఉన్నప్పుడు ఆయనతో ఉన్న సహచర్యాన్ని మననం చేసుకున్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు.

# 314వ రోజు అన్నదానం





ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వరంగల్
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ కు చెందిన పందిరి నవీన్ - స్రవంతి దంపతుల పెద్ద కుమార్తె " పందిరి కృతిక " పుట్టినరోజు సందర్భంగా పందిరి నవీన్ - స్రవంతి దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 314వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడిపెద్ది వెంకటమ్మ ,మడిపెద్ది మహేష్-స్వాతి,ములుకుంట్ల ధనలక్ష్మి,ములుకుంట్ల సాయిపవన్,ములుకుంట్ల సిద్ధార్థ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు(స్విమ్మర్ రాజు),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగల రాంప్రసాద్ , సృజన,జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ),ఊరటి రవికుమార్,యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద దివ్యాంగురాలుకు ఆర్థిక సహాయం

-కార్పొరేటర్ కమర్తపు మురళి చేతులమీదుగా



ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం
కమాన్ బజార్ : ఖమ్మం కమాన్ బజార్లో 30 సంవత్సరాలుగా టీ అమ్ముకొని జీవనం సాగిస్తున్నటువంటి పేదింటి కొండ పుల్లమ్మ దంపతుల కూతురు పేద దివ్యంగురాలు అయిన యువతి రాసి వివాహం కోసం అక్కడ ఉన్న వ్యాపారులు అందరూ కలిసి రాసి వివాహానికి సహాయంగా %=o% 54132.00 నగదు వసూలు చేసి 24 డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళీ చేతుల మీద అందించుట జరిగినది. ఈ కార్యక్రమంలో సీతా రాజబాబు,కమర్తపు కిరణ్,మాధవ్,శ్రవణ్,గుర్రం కవి,ఉదరపు తరానాథ్,సురేష్ తదితరులు పాల్గొన్నారు .

# పధానోపాధ్యాయులు మహదేవ్ రెడ్డినీ సన్మానించిన 2009-10 పదవ తరగతి పూర్వ విద్యార్థులు



ప్రజా స్వేచ్ఛ-ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రమోషన్లలో భాగంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది బాధ్యత స్వీకరించిన మహాదేవరెడ్డిని శుక్రవారం రోజున 2009-10 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల మిత్రుల ఆధ్వర్యంలో మహాదేవ రెడ్డినీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లం నవీన్, బత్తిని ప్రదీప్, విద్యాసాగర్, గట్టు రాజేష్, శ్రీకాంత్, మల్లికార్జున్, రాజు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి, బేతపల్లి లో ఎమ్మెల్యే చేతులు మీదుగా ఏరువాక



ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా ఏరువాక ప్రారంభించారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఎద్దులకు పూజ చేసి నాగలితో పొలం దున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఏరువాక పున్నమి ప్రతి సంవత్సరం జ్యేష్ఠ పూర్ణిమనాడు రైతులందరూ ఈ పండుగను జరుపుకుంటారని,ఏరు అంటే ఎడ్లను కట్టి దున్నడానికి సిద్ధపరచిన నాగలి,ఏరువాక' అంటే దుక్కి ప్రారంభ దినం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు,రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు,వ్యవసాయానికి సిద్ధంగా ఉంచరే ఒక గొప్ప పండుగ ఏరువాక పౌర్ణమి అని ఈ ఏడాది కూడా వర్షాలు సమృద్ధిగా కురిసి వ్యవసాయం రైతులకు పండుగగా మారాలని ఆకాంక్షించారు,అలాగే పొలంలో దుక్కి దున్నడంతో ప్రారంభించి, వ్యవసాయ పనులను ప్రారంభించన ఈ సందర్భంగా ఈ ఏరువాక పూర్ణిమ పర్వదినాన ఎడ్లు, నాగలి, ఇతర వ్యవసాయ పనిముట్లను పూలు, పసుపు, కుంకుమ,ధూప దీపాలు మొదలైన వాటితో పూజించి, దుక్కి దున్నడంతో ప్రారంభమైన వ్యవసాయ పనులు,ఎటువంటి ఆటంకాలు లేకుండా మంచి పంటలు పండాలని భగవంతుని కోరుకుంటు ఈ ఏరువాక పౌర్ణమి రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం అన్నారు,ఉత్తమ రైతులను శాలువతో సన్మానించారు,అదే విధంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మాట ఇచ్చన ప్రకారం వచ్చే ఆగస్టు 15వ తేదీ లోపు రైతులకు 2లక్షలు రుణమాఫీ ఖచ్చితంగా చేసి చూపిస్తాం..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# గంధ మల్ల చెరువు కట్ట మరమ్మత్తుల పనులు ప్రారంభం



ప్రజా స్వేచ్ఛ-, ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని గంధమల్లలో చెరువు కట్ట మరమ్మత్తుల పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కట్ట మరమ్మత్తులు, ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించినట్లు, అందుకోసం మూడు లక్షల 50 వేల రూపాయల నిధులు మంజూరు అయినాయని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీలు అతి త్వరలో అమలు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాంపతి, వర్క్ ఇన్స్పెక్టర్ రవికాంత్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు , పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్, బోళ్ల నరసింహులు, ఓబీసెల్ గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి తిరుపతి, కుంభం సత్తయ్య, సాప మహేష్, బొత్త దయానందు, ఆవుల కృష్ణ, ఉప్పరి బాలయ్య, సాగర్ల కిష్టయ్య , సిరిగిరి నరసయ్య, జక్కుల బాలయ్య, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# బైక్ పై14 కిలోల గంజాయి సరఫరా

**-3 లక్షల విలువచేసే గంజాయి**

**-చాకచక్యంగా పట్టుకున్న మణుగూరు ఏస్ ఐ మేడే ప్రసాద్**



ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా బ్యూరో

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మణుగూరు శివారులో రాజుపేట క్రాస్ రోడ్ సిఎస్పి వద్ద ద్వి చక్ర వాహనం పై మూడు లక్షల విలువ చేసే 14 కేజీల గంజాయినీ రవాణా చేస్తుండగా తనిఖీలో భాగంగా మణుగూరు ఎస్సై మేడ ప్రసాద్,సిబ్బంది చాకచక్యంగా,ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకొని ఇద్దరు వ్యక్తులను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేస్తున్నట్లుగా ఎస్సై మేడ ప్రసాద్ తెలిపారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ డెలిగేట్ రవి కుమార్



ప్రజా స్వేచ్ఛ-ఆలేరు ఆర్సీ :

నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్.ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ రైతులను ఫోన్లో వారితో మాట్లాడి నష్టపోయిన వారందరినీ సంబందిత శాఖ మంత్రితో సహా ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకెళ్లి వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ట్రిబుల్ ఆర్ రైతుల గురించి, నిరంతరం కష్టపడ్డ తంగేళ్ల పల్లి రవికుమార్ ను అభినందించారు. గత ప్రభుత్వం ట్రిబుల్ ఆర్ రైతులపై పెట్టిన కేసుల పరిష్కారం కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మొలుగు లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీ మైనార్టీస్ జిల్లా నాయకులు మమ్మద్ జలీల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడిల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన తరగతి గదులకు శంకుస్థాపన చేసిన

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...**



ప్రజా స్వేచ్ఛ-ప్రతినిధి/వర్ధన్నపేట

ఐనవోలు మండలం ఒంటిమామిడిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్సీ నిధులు,సిడిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన సుమారు 18 లక్షల రూపాయలతో నూతన తరగతి గదులను టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రత్నకుమార్ ,ఉపాధ్యాయులు, ఎంఈఓ ,ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీటీసీ, పిఎస్సిఎస్ డైరెక్టర్, ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గిర్క రాజు, మండల,గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు,పాఠశాల విద్యార్థి విద్యార్థినీలు సిబ్బంది తదితరులు

# ఓ బీసీ మహిళా మేలుకో ! ఈ దేశాన్ని ఏలుకో !

ప్రజా స్వేచ్ఛ- ఎల్బీనగర్

దేశంలో బిసి కులాల పురుష సమాజం బానిసత్వం మత్తు నుండి బయటపడే పరిస్థితి లేదు కాబట్టి మహిళా సమాజమే ముందుకు వచ్చే చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు సాధించుకోవాల్సిన అవసరం ఉన్నది బిసి మహిళల సంయమనాన్ని చేతగాని వారిగా భావించకూడదు అని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు తరిగొప్పుల లక్ష్మి మహేందర్ గారు మాట్లాడుతూ అన్నారు

మహిళా రిజర్వేషన్ బిల్లులో 33% మహిళలకు రిజర్వేషన్లు ఆమోదించగా అందులో 50 మశాతం బీసీ మహిళలకు కేటాయించాలని కోరారు. స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ స్వతంత్ర భారత దేశంలో బీసీ కులాల పురుష సమాజాన్ని వెట్టిచాకిరికి బానిసతనానికి ఉపయోగించుకుంటూ ఆ మత్తులోనే వారిని ఉంచుతూ అగ్రవర్ణాలు అన్ని విధాలా దోపిడీ చేస్తున్నాయి అని అన్నారు రాజకీయంగా సాంఘికంగా ఆర్థికంగా బీసీ కులాల వారు ఎదగకుండా అగ్రవర్ణాల వారు అనగ ద్రొక్కుతూ వస్తున్నారనీ ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో ముఖ్యమైన శాఖలలో అన్నింటిలోనూ అగ్రవర్ణాలకు సంబంధించిన ఉద్యోగస్తులే విధులు నిర్వహిస్తున్నారనీ బీసీ కులాల వారికి ఏ శాఖలోనూ ఏ రంగంలోనూ సరైన ప్రాతినిధ్యము లభించడం లేదనీ ఇది చూస్తూ బీసీ మహిళా సమాజం ఊరుకునే పరిస్థితి నుండి ఉగ్రరూపం దాల్చే పరిస్థితికి వచ్చిందనీ ఇక ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ కులాల పురుష సమాజానికి మహిళా సమాజానికి సరైన జవాబుదారితనం చూపించకుంటే సహించే పరిస్థితి బీసీ మహిళా లోకంలో లేదనీ లక్ష్మి మహేందర్ గారు అన్నారు రేపటినుండి జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో 24వ తేదీన ప్రారంభం కానున్న సమావేశాల్లో బిసి మహిళలకు 50 శాతం రిజర్వేషన్ లు కేంద్ర ప్రభుత్వం అమలు చేసే విధంగా గత ఏడాది ఆమోదించిన 33% మహిళా బిల్లులో సవరణ చేసి బిసి మహిళలకు స్థానం కల్పించాలని అధికారికంగా పదవులు చేపట్టడానికి అవకాశం కలిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఇంకెంతో కాలం ఓపిక పట్టే పరిస్థితి బీసీ సమాజంలో నశించిపోయిందనీ ఇక త్వరలో రాష్ట్రాల్లో జరిగే శాసనసభ ఎన్నికలలో కూడా బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు 50% కల్పిస్తూ మహిళా బిల్లులో ఆమోదించిన 33 శాతం లో బీసీ మహిళలకు 50 శాతం అందులో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతున్నామని అన్నారు 543 మంది పార్లమెంటు సభ్యులు గల లోక్సభలో ఉన్నందున 33 శాతం అనగా కనీసం 170 మంది మహిళలు పార్లమెంటు సభ్యులుగా ఎన్నిక కావలసి ఉన్నదనీ కానీ మొన్నటి ఎన్నికలలో పార్టీలు ఏ ఒక్క పార్టీ కూడా సరైన నిష్పత్తిలో మహిళలకు టిక్కెట్లు ఇవ్వలేదనీ గెలిపించుకునే ప్రయత్నం చేయలేదనీ నామ్ కే వాస్తేగా సమర్థులైన కొంతమంది మహిళా నాయకులకు టికెట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారనీ అదే మహిళా రిజర్వేషన్ ఉన్నట్టయితే 170 మంది మహిళలు పార్లమెంటు సభ్యులుగా గెలిచేవారనీ ఆ 170 మందిలో 50% బీసీ మహిళలు అన్నప్పుడు 85 మంది బీసి మహిళలు కూడా పార్లమెంటు సభ్యులుగా లోక్సభలో ప్రవేశించేవారనీ లక్ష్మీ మహేందర్ గారు అన్నారు ఈ విధంగా తప్పించుకుంటూ తిరిగితే బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వము సరైన రుచి చూడవలసిందేనని హెచ్చరిస్తున్నామనీ అన్నారు ఈ కార్యక్రమంలో కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి గారు పాల్గొన్నారు



కొండూరి లీలావతి చంద్రయ్య ప్రజాపతి బీసీ రాష్ట్ర మహిళా నాయకురాలు



తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి బీసీ రాష్ట్ర మహిళా నాయకురాలు

# పర్మిషన్ లేకుండా నడుపుతున్న స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-శ్రీ చైతన్య స్కూలును సీజ్ చేసిన విద్యాధికారులు.**




ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లాలో విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలన్నారు బీసీ సంఘం నాయకులు భువనగిరి టౌన్ లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ కు పర్మిషన్ లేకుండా క్లాసులునిర్వహిస్తున్నారు డి ఈ ఓ నారాయణరెడ్డికి బీసీ సంఘం విషయం తెలియజేస్తే ఎం ఈ ఓ నాగేశ్వర్ రెడ్డిని పంపి శ్రీ చైతన్య స్కూల్ కు సీల్ విధించడం జరిగింది బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్లెన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు పేదల సొమ్మును 2005 ఫీజు నియంత్రణ చట్ట అమలులో ఉన్న అవన్నీపట్టించుకోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు,గుండెబోయిన సురేష్, బీసీ విద్యార్థి సంఘం మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కొండే కోటేశ్వరి,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్ యాదవ్ ఉమ్మడి జిల్లా బి సి యువజన సంఘం నాయకులు ఎడ్లమహాలింగం ,మహేందర్ గౌడ్ ,వనిత ,దర్శన్ ముదిరాజ్, వెంకట్ ప్రజాపతి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు

### –"తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా"



ప్రజా స్వేచ్ఛ- ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా జిల్లాలోని జర్నలిస్టులకు , శ్రేయోభిలాషులకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా చేయాలని కోరారు . యోగాతో ఆరోగ్యంగా ఉండొచ్చు అని యోగా నిపుణులు చెప్తున్న మాట అని అన్నారు . ప్రతి రోజు రెండు పర్యాయాలు ఉదయం , సాయంత్రం యోగా చేసినట్లయితే మనసు ప్రశాంతంగా ఉండడమే కాకుండా ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా కూడా ఆరోగ్యాన్ని కాపాడుతుంది అని అన్నారు . వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా యోగా చేయొచ్చు అని అన్నారు . యోగాతో లాభాలు చాలా ఉన్నాయని శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవొచ్చు అని ఈ మధ్య కాలంలో ఆరోగ్య వైద్య నిపుణులు చెప్తున్న విషయం ఏంటి అంటే డిప్రెషన్ , నిద్రలేమి వాళ్ళు యోగా చేయడం ద్వారా వాళ్ళ మానసిక పరిస్థితి ఆనందంగా , సంతోషంగా ఉంటుందని అన్నారు .యోగా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులు కూడా మన వంతు ప్రచారం చేసి ప్రజలకు యోగాసనాలను పరిచయం చేయాలని కోరారు.

# అధికార సిబ్బంది తమ విధులను
## సమర్థవంతంగా నిర్వర్తించాలి





### –జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా

ఖమ్మం అధికారులు, సిబ్బంది తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవస్థపై గట్టి నమ్మకం ఉన్నట్లు, అందరు అధికారులు బాధ్యతాయుతంగా తమ తమ విధుల నిర్వహణ చేయాలన్నారు. పరిపాలనలో భాగంగా పథకాల అమలు, లబ్ది చిట్టచివరి లబ్దిదారునికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫైళ్ల నిర్వహణ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్ మెంట్ పై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు హెల్త్ క్యాంపు నిర్వహించి, అందరి హెల్త్ ప్రొఫైల్ సేకరించనున్నట్లు, ఇందుపై పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యం ఎంతో ప్రధానమైనదని, ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకుంటూ, విధుల నిర్వహణ చేయాలన్నారు. కార్యాలయాల సముదాయంలో డైనింగ్ హాల్, టాయిలెట్స్, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వందశాతం ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ రహితంగా కార్యాలయాల నిర్వహణ చేపట్టాలన్నారు. జిల్లా అధికారులను సమస్యల గురించి అడిగి, కావాల్సిన సామాగ్రి, చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సమర్పించాల్సిందిగా తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, అధికారులను పరిచయం చేసుకున్నారు. అధికారులు, సిబ్బంది కలెక్టర్ కి అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టర్, భవన సముదాయం అంతా కలియతిరిగి, కార్యాలయాలను పరిశీలించారు. సంక్షేమ అధికారి కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భావన సముదాయంలో బ్యాంకు, ఏటీఎం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. అవసరాలను బట్టి కార్యాలయాల మార్పులు చేయాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, కేర్ టేకర్ వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఉల్లాసం,శరీర దృఢత్వం...

**- కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య..**
**-ప్రతిఒక్కరూ విధిగా యోగాను అలవాటు చేసుకోవాలి...**
**-ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు..**








ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/హన్మకొండ

యోగాతో మానసిక ఉల్లాసం, శరీర దృఢత్వం ఏర్పడుతుందని హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి అన్నారు. శుక్రవారం జిల్లా ఆయుష్,యువజన క్రీడాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని హనుమకొండ కలెక్టరేట్ సముదాయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఆయుష్ ఆర్జెడి రవి నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్య రక్షణకు,ఒత్తిడి నివారణకు యోగా చాలా ఉపయోగపడుతుందని అన్నారు. యోగాను రోజువారి జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని, రోజు క్రమం తప్పకుండా యోగా చేస్తే రోగాలు రావని ఉన్న రోగాలు నయం అవుతావని తెలిపారు. యోగ విశిష్టతను ప్రపంచ దేశాలు గుర్తించాయని అన్నారు. రోజు పది నిమిషాలు ధ్యానం చేస్తే రోజంతా మానసికంగా శారీరకంగా హుషారుగా ఉంటారని, ఇది పిల్లలకే కాదు పెద్దలకు కూడా చాలా ముఖ్యమని అన్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం, ధ్యానం రోజు చేయాలని అన్నారు. యోగ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యత, ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు ఈ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రపంచ స్థాయిలో యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, దీనిని జీవనశైలిలో భాగం చేసుకునేలా ప్రజలను ప్రేరేపించడం దీని ప్రధాన లక్ష్యం అన్నారు.. యోగా దినోత్సవం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి అపోహలను తొలగిస్తారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి దూరంగా ఉంచడంతో పాటు, మీ మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చుకోవచ్చు అని, ప్రతిఒక్కరూ విధిగా యోగాను అలవాటూ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర మానేజ్మెంట్ కమిటీ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు,హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త ,రీజినల్ డైరెక్టర్ ఆఫ్ యోగ రవి నాయక్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్, ఐనవోలు కంటెస్టెంట్ జడ్పిటిసి పోలపల్లి బుచ్చిరెడ్డి, కోచింగ్ పార్థసారథి, ఐలి చంద్రమోహన్ గౌడ్,జిల్లా అధికారులు,వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు

### –బిజెపి తొర్రూర్ శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్

ప్రజా స్వేచ్ఛ- న్యూస్/తొర్రూర్

యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈరోజు తొర్రూరు లో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో యోగా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. బీజేపి కార్యకర్తలు యోగాసనాలు మరియు ద్యానం సాధన చేయడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ మానవాళికి యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అవుతుంది అని తెలిపారు. ప్రతిరోజూ యోగా సాధన చేయడం వల్ల శారీరిక శ్రమ తో పాటు ఏకాగ్రత పెరుగుతుంది అని, నిత్యం యోగ సాధన చేయడం ద్వారా మనిషి



ఆరోగ్యాంగా ఉండటమే కాకుండా రక్తపోటు, మధుమేహం, హృద్రోగము, కిడ్నీలకు సంభందించిన రుగ్మతలు వంటి శారీరక మరియు మానసిక రుగ్మతల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని తెలిపారు .ప్రస్తుతం కేవలం భారత దేశం లోనే కాదు ప్రపంచ దేశాలు యోగసాధన చేస్తున్నాయన్నారు. యోగ అనేది ఒక శారీరక వ్యాయామం మాత్రమే కాదు ప్రాచీన భారతీయుల మహా జ్ఞానకి నిదర్శనం. ఈరోజు ప్రపంచానికి యోగని పరిచయం చేసి ప్రపంచ దేశాల తో యోగాసనాలు వేయించిన ఘనత నరేంద్ర మోడీ గారిది, ఐక్యరాజ్య సమితి లో యోగా యొక్క విశిష్టత తెలియజేసి, అన్ని దేశాలను ఒప్పించి జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవం గా ప్రకటించారు అని తెలిపారు. ప్రతిఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగసాధన చేయడం ద్వారా ఆరోగ్య వంతులుగా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు చలువాది సత్యనారాయణ ,ఆర్.రాజకుమార్, సిహెచ్.విజయ్ కుమార్, గట్ల భరత్, గంధం రాజు, ప్రేమ్ కుమార్, భూక్యా నాగేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ లో ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు

### –తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

తెలంగాణఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర కోసం తపించిన కీర్తిశేషులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్,శీలం స్వామి,నియోజకవర్గం అధ్యక్షులు జోగు అంజయ్య నోముల శంకర్,మంటి రమేష్. ఎక్కలదేవి శ్రీను,గంధమల్ల మల్లమ్మ,అవిశెట్టి రమేష్,ఐటి పాముల పుష్ప,కదిరేణి స్వామి,మంటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ కి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ప్రజా స్వేచ్ఛ-ఆలేరు ఆర్సీ : హైదరాబాదులోని శాసనసభ కార్యాలయంలో శుక్రవారం రోజు స్పీకర్ గడ్డం ప్రసాద్ ,శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలతో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలసి ప్రొఫెసర్ జయ శంకర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఈరోజు స్వేచ్ఛ వాయువు పీల్చుకుంటున్నామంటే నే ప్రొఫెసర్ జయశంకర్ తొలిదశ మలిదశ ఉద్యమం ఫలితం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమంలో ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తి ఉందని మొన్న జరిగినటువంటి బడిబాట కార్యక్రమంలో ప్రొఫెసర్ బడిబాట అనే నామకరణంతో ఆ కార్యక్రమం చేపట్టామన్నారు. జయశంకర్ ఆలోచనలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని వారి కలలు కన్నటువంటి తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలు సాధిస్తామని తెలిపారు.

## యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఇస్లావత్ నరేష్ కు సన్మానం

ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట




వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఇస్లావత్ నరేష్ నెక్కొండ కు బదిలిఅయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ కస్టమర్లు, సిబ్బంది నరేష్ కు శాలువా కప్పి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు శ్రీనివాస్,వంశీకృష్ణ, రమేష్,సురేష్,రాజశేఖర్,గ్రామ సీనియర్ ఖాతా దారులు నర్సింహారెడ్డి,కృష్ణారెడ్డి, లింగమూర్తి,మురళి నాయక్,సంతోష్,తదితరులు ఉన్నారు.

## నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/వర్ధన్నపేట

ఐనవోలు మండలం పంతిని గ్రామంలో బాలవికాస వారి సహకారంతో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్ ను గ్రామ పార్టీ అధ్యక్షులు మదూరి మల్లేష్ తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ప్రారంబించారు. అనంతరం పార్టీ నాయకులు,గ్రామస్తులు ఎమ్మెల్యే నాగరాజుకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సమ్మేట మహేందర్ గౌడ్ మండల ,గ్రామస్థాయి నాయకులు, బాలవికాస సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిమిసంహారక మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య



ప్రజా స్వేచ్ఛ-ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన జోర్క నరేష్(31) అదే గ్రామానికి చెందిన పంతంగి రాజు పంతంగి వెంకటేష్ ల వద్ద నుంచి నాలుగు ఎకరాల భూమిని గత రెండేళ్ల నుంచి సాగు చేస్తూ జీవనంకొనసాగిస్తున్నాడు. అనంతరం అట్టి భూమిలో పత్తి పంట వేసి నష్టాల పాలు కావడంతో సుమారు నాలుగు లక్షల 50 వేల వరకు అప్పుల పాలయ్యాడు. గురువారం మధ్యాహ్నం దానితో బావి దగ్గరికి వెళ్లి క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఫిర్యాదు దారుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుజరుపుతున్నామని వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ తెలియజేశారు.


## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



ప్రజా స్వేచ్ఛ-ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా నేలకొండలపల్లి మండలంలోని మోటపురం, శంకరగిరి తండా, రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోరట్లగూడెం, కోనాయిగూడెం, అరెగూడెం, ఆచార్లగూడెం, బోదులబండ, మంద్రాజుపల్లి గ్రామాలను, తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లి, సుబ్లేడు, మేడిదపల్లి గ్రామాలను సందర్శిస్తారన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారని తెలిపారు. అదేవిధంగా రాజేశ్వరపురంలో నేలకొండపల్లి మండల లబ్దిదారులకు, బచ్చోడులో తిరుమలాయపాలెం మండల లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను కూడా పంపిణీ చేస్తారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వారి హుండి లెక్కింపు



ప్రజా స్వేచ్ఛ-ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు స్వామివారి ఉండి లెక్కింపు తేదీ 26. 6. 2024 బుధవారం రోజున ఉదయం 10.00 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ అధికారులు,రెవిన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ వారు గ్రామ ప్రజలు భక్తుల సమక్షంలో హుండి లెక్కింపు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం దేవాలయ కార్యనిర్వాహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పథకం అమలుపై జిల్లా సమీక్ష అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు వెంటనే పూర్తి చెయ్యాలి.

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**




ప్రజా స్వేచ్ఛ- /భద్రాద్రి ప్రతినిధి /

జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో , పనులు చేయించే విధానంపై శుక్రవారం నాడు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశమందిరం లో డి ఆర్ డి ఓ విద్యచందన తో కలిసి నీటిపారుదల, పంచాయతీరాజ్, అర్అండ్బీ, మున్సిపల్, పీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ఈఈలతో వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 697 పాఠశాలల్లో పనులు చేసే విధానంపై ఇంజనీర్లకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో తాగునీరు, మిషన్ భగీరథ నీటిని అందించకుండా పాఠశాల ఆవరణలో గాని,తరగతిలో గాని స్టీల్ ట్యాంక్ ఏర్పాటుచేసి దానికి సెడ్మెంట్ ఫిల్టర్ బిగించవలసిందిగాఆదేశించారు. దీనివల్ల విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అంది వర్షాకాలంలో వచ్చే ఎటువంటి వ్యాధులనైనా నివారించవచ్చని తెలిపారు. పిల్లలు భోజన సమయంలో చేతులు కడుక్కోవడానికి, భోజన అనంతరం ప్లేట్స్ కడగడానికి స్టీల్ వాష్ బేసిన్ ఏర్పాటు చేయాలని, వాడిన నీరు ఇంక దానికి ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రికల్ పనులకు సంబంధించి వైరింగ్, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు బిగించవలసిందిగా, వైరింగ్ మొత్తము కన్సిల్డ్ పద్ధతిలో చేయించవలసిందిగా కోరారు. టాయిలెట్లు విషయం గదిలోపల టైల్స్ వాడరాదని కాంక్రీట్ ఫ్లోరింగ్ చేయించి రెడ్ క్సైడ్ తో పెయింట్ వేయాలని దీనివల్ల ఖర్చు తక్కువ అవుతుందని పిల్లలు జారిపడే అవకాశం కూడా ఉండదని తెలిపారు . ఒకవేళ టాయిలెట్ పైకప్పు కారుతూ ఉంటే దానిని తొలగించి జి ఐ షీట్ బిగించవలసిందిగా జిఐ షీట్ పైన కెమికల్ ట్రీట్మెంట్ తో వర్షపు నీరు కాకుండా నివారించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి పాఠశాలలో మునగ,చింత,కరివేపాకు, ఉసిరి,వెలక్కాయ వంటి ఎత్తైన చెట్లు నాటాలన్నారు. పిల్లల ఆహ్లాదం కొరకు మల్లె,మందార, కనకాంబరం నందివర్ధనం, గులాబీ మొక్కలను పెంచాలన్నారు. ఆరోగ్య రీత్యా తులసి, ఇన్సులిన్ ప్లాంట్, రణపాల, నేల ఉసిరి, తిప్పతీగ మొక్కలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ మొక్కల ఏర్పాటులో పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని దానివల్ల విద్యార్థులకు ఒక మంచి సందేశం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్య శాఖ అధికారి వెంకటేశ్వరచారి, ఆర్ అండ్ బి డి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ డి ఈ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ, మెప్మా పి డి రాజేష్, డి పి ఎం సిర్ప్ నాగజ్యోతి, రంగారావు, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఎం ఈ ఓ లు,డీఈలు, ఏ ఈ లు, ఏ పి ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఆచార్య జయశంకర్ వర్ధంతి

**-ఖమ్మం బిఆర్ఎస్ తెలంగాణ భవన్**



ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ఆచార్య జయశంకర్ వర్ధంతి ఖమ్మం బిఆర్ఎస్ తెలంగాణ భవన్లో ఘనంగా జరిగింది. సందర్భంగా జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించిన పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు,నేడు ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,సీనియర్ నాయకులు గుండాల కృష్ణ, ఉప్పల వెంకటరమణ, జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణనే స్వప్నించి, శ్వాసించి మూడు తరాల ఉద్యమకారులకు ప్రేరణగా నిలిచిన మహా మనిషి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చివరి శ్వాస వరకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకత గురించి ఎన్నో కార్యక్రమాలు చేశారని తెలంగాణ సిద్ధాంత కర్తగా ఉద్యమకారులకు దిశ నిర్దేశం చేశారని అంతటి గొప్ప మహనీయుడిని స్మరించుకోవడం మనఅందరి అదృష్టం అని వారికీ నివాళులు అర్పించడం తెలంగాణ రాష్ట్రంలో వున్న ప్రతిఒక్క బిడ్డ భాధ్యత అని కొనియాడారు. జూన్ 21, 2011న జయశంకర్ సార్ కన్నుమూశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీ, కార్పొరేటర్ బుర్రి వెంకట్ ,జక్కుల లక్ష్మయ్య ,ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, నగర ప్రచార కార్యదర్శి షేక్ షకినా, పగడాల నరేందర్, 21వ డివిన్ ఇన్ చార్జి షేక్. ఉస్మాన్,ఆసిఫ్,నన్నెబోయిన సురేష్ ,పిడతల రాంమూర్తి ,చంద్రాకాని శ్రీనివాస్,లింగయ్య ,ఖాదర్ ,తలారి కిట్టు,బురాన్, నరేష్, నాగేశ్వరరావు, కోడిరెక్క ఉమాశంకర్, సైదా హుస్సేన్ ,ఉపేందర్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు భారతి,సురేష్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా కట్టడికి పూర్తిస్థాయిలో చర్యలు

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ప్రజా స్వేచ్ఛ-/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

గంజాయి రవాణా కట్టడికి పూర్తి చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా పోలీసు శాఖను సిపి సునీల్ దత్ ఆదేశించారు.మాదకద్రవ్యాలు,గంజాయి సరఫరా, చట్ట వ్యతిరేక కార్యాకాలపాలు అడ్డుకొనేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పెండింగ్ గంజాయి కేసులపై పోలీసు యంత్రాంగంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సరిహద్దు చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా వాహనాలను తనిఖీ చేయడం ద్వారా గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయగలమన్నారు. రైలు మార్గాలతో పాటు రోడ్డు రవాణా సదుపాయాలు ఉన్న సరిహద్దు రాష్ట్రాల నుండి జిల్లా మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలించే ఆవకాశం వున్న గంజాయి అక్రమ రవాణాను స్థానిక పోలీసులతో పాటు టాస్క్ ఫోర్స్ బృందాలు దృష్టి సారించాలని, సరఫరా మూలాలను కనిపెట్టి వ్యాపారులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారుల నుంచి విక్రయదారుల వరకు సరఫరా లింకుల పై పోలీసుల డేగ కన్ను ఉంచాలని సూచించారు. పనుల కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు, విద్యార్థులు, యువతను ఆసరాగా చేసుకున్న కొందరు గంజాయి స్మగ్లర్లు గంజాయి అందజేసేందుకు పాన్డబ్బాలను అడ్డాలుగా మార్చుకుంటున్నట్టు సమాచారం వుందని ఆయా అడ్డాలలో నిఘా పెట్టాలని ఆదేశించారు.గంజాయి మత్తుకు అలవాటైన యువత, కార్మికులు తమ స్నేహితులతో కలిసి పట్టణ శివారు ప్రాంతాల్లో దమ్ము కొట్టేందుకు సిద్ధపడుతున్నారని, పట్టణ శివార్లలో నిఘాపెంచి గంజాయి దమ్ముకొడుతున్న వారిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు.కళాశాలల్లోకి ఈ విష సంస్కృతి విస్తరిస్తే ఒక విద్యార్థిని చూసి మరొకరు గంజాయికి అలవాటు పడిపోయ్యే ప్రమాదం వుంటుందని కాబట్టి క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వుండాలని సూచించారు. అదేవిధంగా డ్రగ్స్ వాడకం వల్ల జరిగే దుష్పరిణామాల గురించి స్కూళ్లు, కాలేజీలు, పబ్లిక్ ప్రదేశాల్లో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్ ,సిఐ స్వామి, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఎంపీ,ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్యులు



ప్రజా స్వేచ్ఛ- ప్రతినిధి/ జఫర్గడ్

ఇటీవల నూతనంగా ఎన్నికైన వరంగల్ లోకసభ సభ్యురాలు కడియం కావ్య,స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని జఫర్గడ్ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు,సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా నాయకులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి,వైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు రేవూరి రమేష్ , బోనగిరి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ స్టేషన్ ఘన్ పూర్ కు షిఫ్ట్ కాబడిన బరోడా బ్యాంక్ ను తిరిగి జఫర్ గడ్ కు వచ్చేవిధంగా ఎంపీ చొరవ చూపాలని కోరామని వారు తెలిపారు. పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు తగిన ఆర్థిక ప్రణాళికలను రూపొందించి ఎలాంటి ష్యూరిటీలు లేకుండా రుణ సదుపాయం కల్పించే విధంగా కృషిచేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వారు ఎంపీ,ఎమ్మెల్యేను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అంచూరి యుగంధర్ , రేవూరి రమేశ్ గందె సీతారాములు, చిట్టి మిల్లి కృష్ణమూర్తి దాంశెట్టి రామన్న సంతోష్ గందె సోమన్న,దొడ్డ రమేష్ , రేవూరి శ్రీనివాస్ , పాలకుర్తి రాజన్న, బొనగిరిశ్రవణ్ హరి శంకర్ చందర్ సుదర్శన్ మురళి శ్రీధర్ శ్రీనివాస్ పూర్ణచందర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మొలచింతల పల్లి చెంచు మహిళపై విచక్షణ రహితంగా దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

-దొంగ అనే నెపంతో తన హాస్పిటల్లో పనిచేసిన లక్ష్మీని మానసికంగా బాధించి తన చావుకు కారణమైన డాక్టర్ కొండ శ్రీనివాసులు ను చట్టపరంగా శిక్షించాలని డీఎస్పీ కి వినతి
-బాధిత చెంచు మహిళ లక్ష్మీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
-మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాలల చైతన్య సమితి దళిత సంఘాలు



నాగర్ కర్నూల్ జూన్ 21ప్రజా స్వేచ్ఛ

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం మొలచింతల పల్లి గ్రామంలో ఒక చెంచు మహిళ ను పది రోజులుగా చిత్రహింసలకు గురి చేస్తూ బట్టలు విప్పదీసి దాడి చేసి పచ్చికారం నూరి ఆమె ఒంటిమీద రుద్ది మంట పెట్టి మాటల్లో చెప్పలేనంత గోరంగ విచక్షణ రహితంగా దాడి చేసిన వారిని తక్షణమే శిక్షించాలని ఎం ఆర్ పి ఎస్, మాలల చైతన్య సమితి డిమాండ్ చేశారు. బాధిత మహిళలకు ప్రభుత్వం అండగా ఉండే విధంగా భరోసా ఇవ్వాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా ప్రభుత్వం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి క్రూరమైనటువంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ కేసులో అసలు నిందితులను వదిలి పెట్టే విధంగా కేసు ను తప్పుదోవ పట్టిస్తున్నారని, నిందితుల బందువులు ఆరోపిస్తున్నారు. అలా కాకుండా చూడాలని సంఘాల నాయకులు డీస్పీ ని కోరడం జరిగింది. చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన లక్ష్మీ గతంలో సాయి కృప హాస్పిటల్ లో పనిచేయడం జరిగింది. ఆమెను తన హాస్పిటల్ లో దొంగ లెక్కలు చూపిందనే నెపంతో కేసులు పెట్టి నానా ఇబ్బందులకు గురిచేసి ప్రతిసారి ఆమెను కేసు విచారణ కోసం స్టేషన్లకు పిలిచి గతంలో ఉన్న ఎస్సై బాల వెంకటరమణ ఇబ్బంది పెట్టడం జరిగిందని బాధిత కుటుంబాలు వాపోయారు. పోలీస్ స్టేషను కు వచ్చిన మహిళ అక్కడికక్కడే కుప్పకూలింది. స్థానిక ఎస్ఐ చికిత్స కోసం కొల్లాపూర్ హాస్పిటల్ తీసుకువెళ్తే ఆమెను నాగర్ కర్నూల్ హాస్పిటల్ కు తీసుకువెళ్లాలని సూచించిన డాక్టర్ల సూచన మేరకు తీసుకు వెళ్తున్న మార్గమధ్యలో చనిపోవడం జరిగింది. ఆమెను మానసికంగా హింసించి ఆమె చావుకు కారణ మైన డాక్టర్ కొండ శ్రీనివాసులు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బాధిత కుటుంబాని కి న్యాయం జరిగేంత వరకు ఎంఆర్పిఎస్, మాలల చైతన్య సమితి, దళిత సంఘాల నాయకులు అండగా ఉంటారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రమోని యాదగిరి మాదిగ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, మద్దెల రామదాసు మాలల చైతన్య సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు శీలం అగ్ర స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బచ్చలకూర లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్పి నాయకులు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

దబ్బటి శేఖర్



భువనగిరి జూన్ 21: ప్రజా స్వేచ్ఛ-

సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దబ్బటి శేఖర్ మాట్లాడుతూ విద్యను వ్యాపారంగా చేస్తున్న ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని గుర్తింపు లేని పాఠశాలను రద్దు చేయాలని, విద్యార్థినీ, విద్యార్థులకు కనీస వసతులు కల్పించకుండా నిబంధనలకు విరుద్ధంగా పాటిస్తున్న పాఠశాలపై అధికారులు స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# త్వరలోనే హయత్ నగర్ బంజారా కాలనీ నుండి అంబేద్కర్ కాలనీ వరకు నూతన సీసీ రోడ్ నిర్ణయం

- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

ఎల్బీనగర్ ప్రజా స్వేచ్ఛ



హయత్ నగర్ లోని లోతట్టు ప్రాంతాలైన బంజారా కాలనీ నుంచి అంబేద్కర్ వరకు నూతన సీసీ రోడ్డు నిర్మాణం జరగబోతుంది అని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు..బంజారా కాలనీ నుండి అంబేద్కర్ వరకు సీసీ రోడ్ నిర్మాణానికై నిధులు మంజూరు కావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి GHMC ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో లెవెల్స్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు సీసీ రోడ్ నిర్మాణ పనులు వీలైనంత త్వరగా మొదలుపెట్టాలని, బంజారా కాలనీ, అంబేద్కర్ కాలనీలు లోతట్టు ప్రాంతాలు కావడంతో వర్షాలు పడినప్పుడు కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు వారు సూచించారు.. ఈ కార్యక్రమం బీజేపీ మల్కాజ్గిరి పార్లిమెంట్ బండారి భాస్కర్ , %రాజు% చంద్ర శేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ , జవాన్ లక్ష్మయ్య , కాలనీ బీజేపీ నాయకులు జంజా నాయక్,బాలు నాయక్ , శంకర్ నాయక్ , భరత్,కిరణ్ ఇతర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే..





చిలమత్తూరు ప్రజా స్వేచ్ఛ

చిలమత్తూరు మండల పరిధిలోని కోడూరు పంచాయతీ సుబ్బారావు పేట అంగన్వాడి కేంద్రంలో హిందూపురం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ రెడ్డి రమణమ్మ, సూపర్వైజర్ సునీత బాయి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలు పైబడిన చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించేందుకు ప్రభుత్వం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రంలో ఉన్న చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు మంచి పౌష్టికాహారం అందేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, వీటిని అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పౌష్టికాహారం అందిస్తుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల దీటుగా అంగన్వాడి కేంద్రంలో ఆంగ్ల విద్యను అందిస్తున్నారని తెలిపారు. వీటితోపాటు పౌష్టికాహార లైన కోడిగుడ్లు, పాలు, రకరకాల కూరగాయల తో, ఆకుకూరలతో వండిన ఆహారాన్ని అందిస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులదని సూచించారు. అనంతరం "అంగనవాడి కేంద్రం ముద్దు-కాన్వెంట్ వద్దు" అంగన్వాడి విద్య ఆటపాటలు విద్య అనే నినాదలతో ర్యాలీ నిర్వహించారు. అంగనవాడి పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూపురం ఐసిడిఎస్ సిడిపిఓ రెడ్డి రమణమ్మ, సూపర్వైజర్ సునీత బాయి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ నిర్వహణకు సీఎంకు రూ.లక్ష విరాళం






అమరావతి ప్రజా స్వేచ్ఛ

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో పునరుద్ధరించనున్న అన్న క్యాంటీన్ల నిర్వహణకు గుంటూరుకు చెందిన మర్రిపూడి సుష్మ అనే యువతి విరాళం అందించారు. సీఎం చంద్రబాబు నాయుడును సచివాలయంలో శుక్రవారం కలిసి లక్ష రూపాయల చెక్కు అందించారు. గుంటూరు పట్టణం, వికాస్ నగర్ కు చెందిన సుష్మ యూఎస్ఏ లో ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల ను వైసీపీ ప్రభుత్వం మూసేసిందని, మళ్లీ టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్ల ను పునరుద్ధరిస్తున్నందున ప్రభుత్వానికి తమ వంతుసాయంగా విరాళం అందించామని సుష్మ కుటుంబ సభ్యులు తెలిపారు. సుష్మతో పాటు ఆమె తల్లిదండ్రులు రాధాకృష్ణ, మంజువాణిని సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు.

# 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకున్న 1 తెలంగాణ బాలికలు బిఎన్, ఎన్సీసీ





హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని సికింద్రాబాద్లోని 1 తెలంగాణ బాలికల బిఎన్ ఎన్సిసి క్యాడెట్లు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. కోఠి లోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం (తెలంగాణ రాష్ట్రంలోని మొదటి మహిళా విశ్వవిద్యాలయం) హెరిటేజ్ భవనాల పచ్చిక బయళ్ల మధ్య ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. లెఫ్టినెంట్ కల్నల్ సంగీతా కుమారి నేతృత్వంలోని 1 తెలంగాణ బాలికల బిఎన్ ఎన్ సి సి కి చెందిన 550 మంది క్యాడెట్లు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని "నమస్తే ఇండియా ఫౌండేషన్" వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు తెలంగాణ యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బ్రిజ్ భూషణ్ పురోహిత్ సమన్వయం చేసారు. ప్రామాణిక యోగా ప్రోటోకాల్ ద్వారా క్యాడెట్లకు పురోహిత్ మార్గనిర్దేశం చేశారు, యోగా సాధన ద్వారా మనస్సు, శరీరాన్ని బ్యాలెన్స్ చేసుకోవాల్సిందిగా క్యాడెట్లను కోరారు. ఈ సంవత్సరం "యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ" అనే థీమ్ వ్యక్తిగత ఆరోగ్యం, సామాజిక శ్రేయస్సుపై యోగా యొక్క ప్రభావాన్ని నొక్కి చెబుతుంది. బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మేజర్ చాముండి, లెఫ్టినెంట్ దీపికా రావు, టీఎంవీ యొక్క ఏఎన్ఓ, బెటాలియన్ ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆత్మకూరు ఎం జూన్ 21: ప్రజా స్వేచ్ఛ**
ఆత్మకూరు మండలం పల్లెర్ల, పోతిరెడ్డిపల్లి రెండు గ్రామాలలో వాటర్ ప్లాంట్ లను ఎం ఎల్ ఏ బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీపీ తండు మంగమ్మ, ఆత్మకూరు ఎం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ కు నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు జూన్ 21: ప్రజా స్వేచ్ఛ**
హైదరాబాద్ లోని శాసనసభ కార్యాలయం లో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలసి ప్రొఫెసర్ జయశంకర్ వారి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఈరోజు స్వేచ్ఛ పీల్చుకున్నట్టున్నామంటే అది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ జయశంకర్ తొలి దశ, మలి దశ ఉద్యమం ఫలితం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమంలో ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తి ఉందని మొన్న జరిగినటువంటి బడిబాట కార్యక్రమంలో ఆ కార్యక్రమం చేపట్టామన్నారు. జయశంకర్ ఆలోచనలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని వారి కలలు కన్నటువంటి తెలంగాణ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలు సాధిస్తామని తెలిపారు.

## కొల్లూరు మదర్ డైరీ పాల సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు గంగరాజు రామకృష్ణ



**ఆలేరు జూన్ 21: ప్రజా స్వేచ్ఛ**
ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు గంగరాజు రామకృష్ణ కొల్లూరు మదర్ డైరీ పాల సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఎన్నికల నియామక పత్రాన్ని పాల మదర్ డైరీ పాల సంఘాల ఎలక్షన్ ఆఫీసర్ పరిగల రాములు సార్ నియమక పత్రాన్ని గంగరాజు రామకృష్ణకు అందజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ నా నియమక పట్ల మదర్ డైరీ పాల సంఘం సొసైటీకి రైతులకు అండగా ఉంటానని సొసైటీని అభివృద్ధి పథకంలో తీసుకు వెళ్తానని నా నియామక పట్ల కొల్లూరు పాల సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొల్లూరు. జనగాం వెంకట్ పాపిరెడ్డి ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కృష్ణయ్య గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొంతం శ్యామ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిల్లల మరి శంకరయ్య, కోటగిరి శ్రీధర్, గ్యాదపాక మహేందర్, సుధాకర్, ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లు కోటగిరి వెంకటేష్, దారా సురేష్, అచ్చిని బిక్షపతి, గ్యాదాపాక సాంబులు, గ్యాదపాక శ్రీను, గాజుల కొమరమ్మ, గ్యాదపాక కమలమ్మ, బండి పరమేష్, ఐలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండడానికి యోగా దివ్యఔషధం...

### -ఎంపీడీవో పి కరుణాకర్ రావు...



**ప్రజా స్వేచ్ఛ-:/అడవిదేవులపల్లి**
అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అడవిదేవులపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని ఎంపీడీవో పి కరుణాకర్ రావు సందర్శించి పనులను పరిశీలించారు.అనంతరం ఉపాధి హామీ కూలీలతో యోగాసనాలు చేయించారు.వారికి యోగ ద్వారా మానసిక ఒత్తిళ్లను తగ్గిస్తుందని, మానసికానందన్ని, మంచి ఆరోగ్యంగా ఉండడానికి దివ్యఔషధంగా ఉపయోగపడుతుందని తగు సూచనలు చేశారు.

# ఆయిల్ పామ్ పంట సాగుపై జిల్లా స్థాయి రైతు అవగాహన సదస్సు




**వికారాబాద్ ప్రజా స్వేచ్ఛ-**
వికారాబాద్ జిల్లా రైతన్నలకు మనవి ఏమనగా తేదీ 21-06-2024 రోజున అనగా శుక్రవారం ఉదయం 10.30 గంటలకు తాండూరు టౌన్ లోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఉద్యాన శాఖ ఇకోపామ్ ఆయిల్ అండ్ ఫట్స్ ప్రైవేట్ ఇండస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగు మీద అవగాహన కల్పించడం జరిగింది. ఔత్సాహికులైన రైతులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. స్వప్న పరిమల్ గుప్త, మున్సిపల్ ఛైర్పర్సన్, తాండూర్, మాట్లాడుతూ ఇన్ని పథకాలు సబ్సిడీలు ప్రభుత్వం ఇస్తున్నప్పుడు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వికారాబాద్ మండల ఎంపీపీ కె.చంద్రకళ, తాండూర్ పిఏసిఎస్ చైర్మన్, రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తనే స్వయంగా వారి క్షేత్రం లో ఆయిల్ పాం సాగు చేస్తున్నారని, రెండు సంవత్సరాలుగా ఈ పథకం కోసం రైతులు వేచి చూస్తున్నారని చెప్పుకొచ్చారు. డా.బి.ఎన్ రావు, సీనియర్ శాస్త్రవేత్తలు, కన్సల్టెంట్, %ూ/శీ% డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, హైదరాబాద్, తెలంగాణ ఆయిల్ పామ్ సాగు గురించి వివరంగా చెప్పారు. ఆయిల్ పామ్ పంటకు నేల, నీరు, పోషకాలు ఆవశ్యకత గురించి వివరించారు. పి.లహరి, ఉద్యాన సహాయ సంచాలకులు, డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, హైదరాబాద్, తెలంగాణ, ఆయిల్ పామ్ పంట యొక్క ఆవశ్యకత, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు గురించి వివరించారు. గోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా నేల రకాలు, డా.సుధాకర్, సైంటిస్ట్, ఎఆర్ఎస్, తాండూర్, ఎం.ఏ సత్తార్, జిల్లా ఉద్యాన అధికారి, డా.శ్రీవిజయన్, సైంటిస్ట్, పామ్ఎలిట్ సీడ్ కంపెనీ, మాట్లాడుతూ ఇండోనేషియా లో వర్షపాతం భారత దేశ వర్షపాతం కంటే రెండున్నర ఇంతలు ఎక్కువున్నప్పటికి భారత దేశం లో ఆయిల్ పామ్ మంచి పెరుగుదల చూపిస్తుందని అన్నారు. 3-5 సంవత్సరాల్లో మంచి ఆదాయాన్ని ఇస్తుందని చెప్తున్నారు. ఇండోనేషియా రైతులు ఈ పంట వల్ల ధనవంతులుగా మారారని చెప్పుకొచ్చారు. ఇదే భారతదేశం లో కూడా జరుగుతుందని భావించారు. ఇక్కడి రైతులు ఆయిల్ పామ్ తో పాటు అంతరపంటలు వేసి ఇంకా ఎక్కువ లాభాలు సాధిస్తున్నారని చెప్పారు. డా.వై.ఎస్ రంగనాయకులు, కన్సల్టెంట్, ఎకోపామ్ ఆయిల్ ఫ్యాట్ ప్రైవేట్ లిమిటెడ్ మాట్లాడుతూ ఈ పంటకు దొంగల బెడద, కోతుల బెడద, దళారీల బెడద ఉండదని చెప్పారు. ఆయిల్ పామ్ చట్టం ప్రకారం కంపెనీ గెలలను కొనుగోలు చేయాలని చెప్పారు. సాంకేతిక సహాయం అందించే సిబ్బంది కంపెనీ తరఫున ఉంటారని వివరించారు. డా.లక్ష్మన్, కో ఆర్డినేటర్, డిఏఏటిటిసి, తాండూర్, శ్రీ బంత్వారం ప్రభాకర్ రెడ్డి, సీనియర్ పొలిటీషియన్, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ సిబ్బంది, ఎకోపాం ఆయిల్ పామ్ ఆయిల్ %ం% ఫ్యాట్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం



**వలిగొండ ప్రజా స్వేచ్ఛ**
వలిగొండ శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో యోగా గురువు కుచుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఒత్తిళ్ల కారణంగా చాలామంది బీపీ షుగర్ థైరాడ్ ఉభయ కాయం ఆస్తమా నరాల బలహీనత వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు దీంతో ఆస్పత్రుల చుట్టూ తిరిగి వేల రూపాయలు ఖర్చు చేసినా వచ్చిన రోగాలు మాత్రం పూర్తిగా నయం కావడం లేదు అందుకే క్రమం తప్పకుండా ప్రతిరోజు గంట నుంచి గంటన్నర వరకు యోగ ఆసనాలు వేయడం ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని రోగనివశక్తి మరియు ఎటువంటి రోగాలు దరి చేరవని యోగాసనాలు వేయడం వలన అన్ని శరీర భాగాలు కదలడంతో శరీరంలో ఎలాంటి కఠినమైన సమస్య వచ్చిన ఎదుర్కోవడానికి వీలుగా జీవితంలో యోగ ఒక భాగముగా చేసుకొని ప్రతిరోజు యోగాను అభ్యాదించాలి అని ప్రతి కుటుంబంలో ఈ అలవాటు ఉండాలి మెడిటేషన్ ఆధ్వర్యంలో మనము ఈ యొక్క యోగా శిక్షణను ఇస్తున్నట్లు కూడా తెలియజేశారు దంతురి సత్తయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో యోగా వ్యాయామంపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతుంది అన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మత్స్యగిరి గుట్ట ధర్మకర్త కట్ట జ్యోతి అశోక్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వేములకొండ వాస్తవ్యులు యోగ మ్యాట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉప్పునూతల సత్యం సార్, బచ్చు శ్రీనివాస్ , బోళ్ల సుదర్శన్ , రాచమల్ల కృష్ణయ్య,పోలేపాక బిక్షపతి, పబ్బు స్వామి గౌడ్,నాగేల్లి వలి, వంగరి రమేష్ , ఎడవెల్లి అనిల్, పోలేపాక జానకి రాములు, మైసొల్ల శ్రీకాంత్, బాలగోని మధు, వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు యోగాసనాలు



**వలిగొండ ప్రజా స్వేచ్ఛ**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో ముఖ్యఅతిథిగా అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్ , పాల్గొని ఉపాధి హామీ కూలీలకు యోగ ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతిరోజు ఒక 20 నిమిషాలు మీరు యోగాసనాలు చేయడం వలన మీరు ఆరోగ్యవంతులుగా, ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో రెడ్ల రేపాక ఎంపీటీసీ నోముల మల్లేష్ , ఏ.పి.ఓ. పరశు రాములు,ఇంజనీరింగ్ విక్రమ్ , టెక్నికల్ అసిస్టెంట్ వెంకన్న,ఫీల్డ్ అసిస్టెంట్ సునీత ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వివేకానంద హై స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం




**రాయికోడ్ ప్రజా స్వేచ్ఛ**
సంగారెడ్డి జిల్లా : రాయికోడ్ మండల పరిధిలోని శ్రీ వివేకానంద పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ రకాల యోగాసనాలు,సూర్య నమస్కారాలు,ధ్యానము చేయించడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పటోళ్ల విట్టల్ మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాలు అన్ని యోగాను అనుసరిస్తున్నాయి, జిమ్ కు వెళ్లడం కంటే యోగ అధిక ప్రాధాన్యతను కలిగి ఉందన్నారు. ప్రిన్సిపాల్ సి.లీన మాట్లాడుతూ యోగ,ధ్యానం వల్ల విద్యార్థులలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి మానసిక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో పి ఈ టి అంజయ్య మరియు ఉపాధ్యాయ బృందము విద్యార్థులు పాల్గొన్నారు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492